78

# పువ్వులు నలగని రాత్రి

ప్రొద్దు పోయింది.

సిగ్గుపడవలసిన పని చేయాలనుకున్నప్పుడు చీకటి పడేదాక వేచి ఉండక తప్పదు.

నల్లనివాని కోసం కనులు కాయలు కాచేదాక ఎదురుచూపిన రాధ మురళీరవం విని మైమరచినంత సంబరంతో చీకటిని ఆహ్వానించాడు బుచ్చిబాబు.

పనిపిల్ల మంగ గది గుమ్మం వద్ద నిలబడి—"నీళ్ళు కాగేయండీ, బాబుగారూ!" అంది. బుచ్చిబాబు రేడియో ఆపి, లేచి నిలబడి ఒళ్ళు విరుచుకున్నాడు. స్నానపుగదిలోకి దారి తీశాడు. తెల్లగా తోమిన కారియరు చేతబట్టుకుని మంగ బయటికి నడిచింది.

కొత్త సబ్బు మీది కాగితం పొరను ఊడదీశాడు బుచ్చిబాబు. సబ్బు బిళ్ళను మత్తుగా వాసన చూశాడు. వెన్నెలలో పడుకున్న సుందరాంగి ముఖం మీది కురుల్ని మెల్లగా పక్కకు నెట్టి, ఆమె చెవిలో గుసగుసలాడే కొంటెగాలిలా అతనిలో ఒదిగి ఉన్న కోరిక అటు ఇటు ఒత్తిగిలి, చిలిపిగా అతని గుండెను ఉయ్యాలలు ఊపింది. అతని శరీరాన్ని సబ్బునురగలు దక్కించుకోగా, వలచిన దేవకన్యల్లాంటి ఊహలు అతని హృదయాన్ని దొంగిలించుకు పోయాయి.

గాజుల చప్పుడు విని ఈ లోకంలోకి తిరిగి వచ్చాడు. మంగ భోజనం తెచ్చిందన్నమాట! అతను స్నానం ముగించి, తువ్వాలుతో ఒళ్ళు తుడుచుకుని గదిలోకి నడిచాడు.

ఇంకా ఎవరూ చెయ్యితాకని కన్నెవలపులాంటి తెల్లటి పంచె క
కున్నాడు. తెల్లని బనీను తొడుక్కున్నాడు. సన్నగా ఈలపాట పాడుత
తన ఉంగరాల జుత్తుకు సింగారాలు దిద్దాడు. అద్దంలో చూసుకుంటూ ము
నికి పౌడరు అద్దుకుంటున్నాడు.

ఒక చేత్తో మరో చేతి గాజుల్ని సవరించుకుంటూ గుమ్మం దగ్గ
నిలబడింది మంగ. "భోజనం బల్లమీద పెట్టానండీ! నేను వెళ్ళాలి!"

ఈలపాట ఆగిపోయింది. బుచ్చిబాబు ఆమెవైపు చూశాడు. వ
చిన్నపిల్ల. అందమైన కళ్ళు. తెల్లటి పువ్వులమీద వాలిన నల్లటి తుమ్మె
ల్లాంటి కళ్ళు. ఆ అమ్మాయి పరికిణీ కట్టుకుంది. చిరిగిన రవిక తొ
క్కుంది. తన పేదరికాన్ని కాపాడుకోవటానికన్నట్టు ఓణీకూడా వేసుకుం
ఆమె వయస్సు పన్నెండు, పదమూడేళ్ళ కంటే ఎక్కువ ఉండదు. అయిన
కలుగులోని ఎలుకలా ఆమెలో యౌవనం భయంభయంగా తొంగిచూస్తూం
కన్నార్పకుండా అతనలా చూస్తూంటే, ఆమె పైట సర్దుకొంది.

అంతకు ముందే ఆమె అతన్ని డబ్బు అడిగింది. ఇప్పుడు అం
కోసమే నిలబడి ఉందన్నమాట!

"ఇలా రా, మంగా!" అన్నాడు బుచ్చిబాబు.

మంగ సిగ్గుపడుతూ దగ్గరకు వచ్చింది.

అతను మేజా సొరుగు లాగాడు. పర్సులోనుంచి పది రూపాయ
కాగితం బయటికి తీశాడు. "ఇందా!" అన్నాడు.

ఆమె చెయ్యి చాచింది. అతను నవ్వుతూ ఆ చేతిని పట్టుకుని, ప
రూపాయల నోటు అందులో పెట్టాడు. మొరటుగా ఆమె బుగ్గ గిల్లాడ
ఆమె సిగ్గుపడలేదు. కంగారు పడలేదు. నోటు అందుకుని, చేతితో చెం
రుద్దుకుంటూ వెళ్ళిపోయింది.

బుచ్చిబాబు సిగ్గుపడ్డాడు. 'ఎప్పుడూ లేనిది ఈవేళ ఇంత వెకిలి
ప్రవర్తించానేమిటీ? అయినా ఇంత కక్కుర్తి పనికిరాదు. మరీ చిన్నపిల్ల—
ఏమనుకొందో ఏమో?' అనుకున్నాడు.

భోజనం రుచించలేదు. మనస్సు మరి దేనిమీదో వుంది. ఆ మనస్సును మందలించి భోజనం మీదికి లాగడం ఇష్టంలేక, త్వరగా చెయ్యి కడుక్కున్నాడు. తువ్వాలుతో చెయ్యి తుడుచుకుంటూ సోఫాలోకి ఒరిగాడు. గోడ గడియారంలోకి చూశాడు. ఇంకా వ్యవధి ఉంది. మేజామీది రిస్టువాచీని చేతికి కట్టుకున్నాడతను. ఇల్లంతా నిశ్శబ్దంగా వుంది. ఆ నిశ్శబ్దంలో అతను ఒంటరిగా వున్నాడు. అతనితో ఊసులాడడానికి ఎవరూ లేరు. ప్రక్కన రేడియో మాత్రం వుంది. అతను రేడియో ఆన్ చేశాడు. అతని గుండెమోతకు ప్రతిధ్వనిలా 'ఈ రేయి నీవూ నేనూ ఎలాగైన కలవాలి' అంటూ ఏదో సినిమాలోని యుగళగీతం రేడియోలోనుంచి అలలై కదిలి వచ్చింది.

తన్మయుడై పాటవింటూ, సిగరెట్టు ముట్టించాడు బుచ్చిబాబు. అతను నిర్మించుకుంటున్న ఊహాజగత్తులా సిగరెట్టు పొగలు వలయాలై పైకి లేచి పైకప్పును ముద్దిడుకుంటున్నాయి. ఆ వలయాల వెంట కదులుతున్న అతని చూపులు గోడమీదున్న కాలెండరు మీద నిలిచాయి. అందులో అందమైన సినిమా తార బొమ్మ వుంది. ఆమె నవ్వుతూ వుంది. ఆ కళ్ళు సూటిగా తన కళ్ళలోకి చూస్తున్నట్లున్నాయి. ఆ సమ్మోహనాకారం మీదినుంచి అతని చూపులు ప్రక్కనున్న పందిరిమంచం మీదికి ప్రసరించాయి. అతని పెదవుల మీద సన్నని నవ్వు తీగెలు సాగింది.

బుచ్చిబాబు పైకిలేచాడు. కాలెండరు వద్దకు వెళ్ళి ఆగాడు. దాని పక్కనే మరో కాలెండరు. సుప్రసిద్ధ చిత్రకారుడు వేసిన తైలవర్ణచిత్రానికి నకలు అది. సజీవశిల్పంలా వున్న సుందరాంగి ఒకతె చంకన నీళ్ళకడవతో మడుగు గట్టున నిలబడి వుంది. అప్పుడే మడుగులో స్నానం చేసిందేమో— ఆమె ఒంటిమీది తడిబట్టలు ఆమె పరువాన్ని దాచలేకపోతున్నాయి.

పగ్గం తెంచుకుని చేనిలో చొరబడబోతున్న కోడెదూడను పొలంకాపు అదిలించినట్లు ఆ పక్కనే మరో ఛాయా చిత్రం అతని కంటబడింది. సంవత్సరం క్రితం తానొక ఇంటివాడైనప్పుడు పత్నీసమేతంగా తీయించు

న్న ఫోటో అది! అందులో శోభ తన భుజానికి అంటుకుని వుంది. నడి యి గడిచిన పిదప తన బాహువల్లరుల్లోనుంచి పైకిలేచి పిల్లిలా వెళ్ళిపో తున్న గోపికాలోలుడి వైపు చూసే సత్యభామలా ఇప్పు డామె తన కళ్ళ కి చూస్తున్నట్లనిపించింది. బుచ్చిబాబు కాస్త సిగ్గుపడి ముఖం పక్కకు ప్పుకున్నాడు. వెనక్కి నడిచి వచ్చి మౌనంగా సోఫాలో కూర్చున్నాడు. ళ్ళీ ఆ ఫోటోవైపు చూసే ధైర్యం అతనికి లేకపోయింది.

చివరిదాకా కాలిన సిగరెట్టు అతని చేతిని చురుక్కున ముద్దెట్టుకున్నది. తను సిగరెట్టుముక్కను నేలమీద పడవేసి, కాలిబొటనవేలితో ఆర్పివేశాడు. ష్టువాచీలోకి చూసి ఒకటి రెండు క్షణాలు తటపటాయించి పైకి లేచాడు. లాక్కా తొడుక్కుని, కండువా తీసి భుజంమీద వేసుకున్నాడు. పర్సు జేబులో ంచుకున్నాడు. రేడియో ఆపి, లైటు ఆర్పాడు. ఇంటికి తాళంవేసి, వీధి ంబడి నడవడం మొదలుపెట్టాడు.

తిన్నగా నడిస్తే సినిమారోడ్డు వస్తుంది. తాను వెళ్ళవలసింది సినిమా డ్డుమీదికే! అయితే అక్కడ తనకోసం పెరుమాళ్లు, సభాపతి వేచి ంటారేమో! మెడకు డోలు కట్టుకున్నట్టు తన పాలిటికి వాళ్ళొకరు! ందుగా వాళ్ళను వదిలించుకోవడం ఎలా?

సినిమా రోడ్డుమీదికి వచ్చాడు బుచ్చిబాబు.

అతనికి కోపం వచ్చింది. పిండం కోసం వేచి ఉన్న కాకుల్లా మారప్ప ట్టి కొట్టుపక్కన సిద్ధంగా కూర్చుని ఉన్నారు పెరుమాళ్ళు, సభాపతి. ఆ ద్దరూ అతన్ని చూసి, సంతోషంతో చేతులు విసిరారు.

“ఏం బుచ్చీ, ఇంతాలస్యం? ఊరినుంచీ మీ ఆవిడేమన్నా వచ్చిందా మిటీ?” అన్నాడు సభాపతి.

“ఏడ్చినట్టే ఉంది నీ తెలివి! రాకరాక పెళ్ళాం వస్తే, వాడు మన గ్గరి కెందుకొస్తాడు? బహుశా వాళ్ళమ్మగారొచ్చారేమో!” అన్నాడు పెరు మాళ్లు.

వారంరోజుల కిందట బుచ్చిబాబు తల్లి ఏదో టూరిస్టు బస్సులో దక్షిణదేశ యాత్రకు వెళ్ళింది. పది రోజుల యాత్ర! ఇంట్లో ప్రియురాలితో విచ్చలవిడిగా శృంగారయాత్ర చేయవచ్చు కదా అని మురిసిపోయాడు బుచ్చిబాబు. ఆమె అలా బస్సెక్కగానే అతనికి ఒక టెలిగ్రామ్ వచ్చింది. అతని మామగారికి సుస్తీగా వుందని, కూతురూ అల్లుడూ బయలుదేరి రావాలని అందులో వుంది. ఇంటికి తాళం వేసి ఇద్దరూ వెళ్ళారు. అప్పటికే మామగారు జనరల్ హాస్పిటల్‌లో మకాం చేశారు. 'ప్రాణానికేమీ భయం' లేదన్నారు డాక్టర్లు. 'అయితే ఇంకేం! మనం ఇంటికెళ్దాం పద, శోభా!' అన్నాడు తాను. 'రెండు రోజులుండి వస్తుందిలే, నాయనా!' అన్నారు అత్తగారు. 'రెండు రోజుల్లో వచ్చేయాలి సుమా!' అని పెళ్ళాం చెవికొరికి వచ్చేశాడు తాను. వారం రోజులు కావస్తున్నాయి. ఆమె రాలేదు. నిన్న ఉత్తరం వచ్చింది. 'నేడో రేపో నాన్నగారిని డిస్చార్జి చేస్తారు, ఆ వెంటనే నేనూ వచ్చేస్తున్నాను' అని వ్రాసింది శోభ.

శోభ రాగానే ఆమెకు గట్టి ముద్దొకటిచ్చి, దూరంగా పడుకోవాలన్నంత కోపం వచ్చింది బుచ్చిబాబుకి.

"ఏమిటబ్బా ఆ దీర్ఘాలోచన? రావయ్యారా! నీకోసమే పడిగాపులు పడి చస్తున్నాము" అన్నాడు పెరుమాళ్లు.

మారప్పశెట్టి కొట్టు పక్కన మూసి వున్న లాండ్రీ ముందర మెట్ల మీద పెరుమాళ్లు, సభాపతి కూర్చుని వున్నారు. పై మెట్టు బుచ్చిబాబు కోసమే ఎదురు చూస్తూ వుంది. అతను మాట్లాడకుండా వెళ్ళి తన స్థానాన్ని అలంకరించాడు. ఇక ఆనాటి సభా కార్యక్రమం ప్రారంభమైనట్లే నన్నమాట!

ప్రతిరోజూ సినిమా రోడ్డు నిర్మానుష్యమైపోయిన తరవాత నడిరేయి వరకూ అక్కడ మిగిలిపోయేవాళ్లు ఆ ముగ్గురే! ఈ కొలువు ఏ నాడూ కుంటు పడలేదు.

ఆ ముగ్గురికీ చాలా విషయాల్లో సామ్యం వున్నది. కేవలం ప్రొద్దు

పుచ్చడం ఒక్కటే ఆ ముగ్గురి ప్రధానాశయం. బాధ్యతల రోటిలో ఏ
దూర్చక పూల రంగడిలా బ్రతుకుతున్న వాళ్లే ముగ్గురూ!

అత్త మామల నుండి సంక్రమించిన పొలం పుట్రా, ఇల్లూ వాకి
పెరుమాళ్ళుకి బువ్వపెట్టి, జోలపాడుతున్నాయి. వాటిమీద సర్వాధికారా
అతని పెళ్లానివే! వేళకు తినడం, పాతికో పరకో దొరికినప్పుడు నా
తడుపుకుని గుర్రపెట్టడం అతని విద్యుక్తధర్మాలు.

సభాపతి నాన్న ఇంకా బతికే వున్నాడు. పిండిమర, వడ్డీ వ్యాపారం
అతను కాపాడుకుంటూ వస్తున్న జీవనోపాధులు. అతనికి తన సుపుత్రు
మీద నమ్మకం లేదు. చేతికి పావలాకాసు దొరకగానే మిఠాయి దుకాణా
పరుగు తీసే కుర్ర వెధవలకు, ఎద్దుల్లాంటి తన కొడుకులకు సూదిబెజ్జ మ
తేడాకూడా లేదని ఆ ముసలాయనకు బాగా తెలుసు. సభాపతి ఇంటికి ఎ
ఆలస్యంగా వెళ్ళినా, అతని కంచంలో అన్నం ఎక్కడికీ పోదు.

సంఘంలో వ్యక్తికి పరువు ప్రతిష్టలను అంటగట్టే యోగ్యతలేవై
వున్నాయో, వాటినన్నిటినీ భగవంతుడు బుచ్చిబాబుకి ప్రసాదించాడు. ప
పరగా వస్తూన్న లంకంత ఆస్తి అతనిది. తల్లిదండ్రులు ముచ్చటపడి పె
కున్న పేరుకు వన్నెలదిద్దే పట్టం కూడా వుంది. బంగారం పండే భూమ
కౌలుకిచ్చాడు. మామగారు వరకట్నంగా ఇచ్చిన ఇరవై వేల రూపాం
రొక్కాన్ని బాంకులో భద్రపరుచుకున్నాడు. ఇండ్ల అద్దెల రూపంలో
నెలా వచ్చే రెండువందల రూపాయల్ని స్వంత ఖర్చులకు వాడుకు
న్నాడు.

అతను చేయవలసింది ఒక్కటే! కాలక్షేపం! కాలక్షేపానికి పనికి
ఉపకరణాలు అతనికి బోలెడున్నాయి. రేడియో, పత్రికలు, విలువైన సిగ
అపరాహ్ణం పూట క్లబ్బులో పేకాట. సాయంకాలం టెన్నిస్ కోర్టు,
రేయిదాక పెరుమాళ్లు, సభాపతి, నడిజాము వేళ వుత్తడి బొమ్మల
పెళ్ళాం!

బుచ్చిబాబుకీ, మిగిలిన ఇద్దరికీ వున్న తేడా ఒకటే: ఆర్థిక స్వాతంత్ర్యం! అతనొక అక్షయ పాత్రలాంటి మనీపర్సు!

డబ్బు లేకున్నా, వాళ్లకు రెక్కలున్నాయి. ఆ రెక్కలెక్కి వాళ్లు దేవలోకం కూడా వెళ్ళి దేవేంద్రుడంతటి వాణ్ణి పలకరించి రాగలరు. పెరుమాళ్లు జిల్లాలోని బంజరుభూముల్ని గురించి మాట్లాడితే, సభాపతి లిక్కర్ షాపు నిర్వహణను గురించి మాట్లాడతాడు. పెరుమాళ్లు గిండీరేసుల్నిగురించి ముచ్చటి స్తే, సభాపతి తమిళనాడు రాఫిల్ గురించి, అంతవరకూ బహుమతులు పొందిన అదృష్టవంతుల్ని గురించి మంతనాలాడతాడు. రాష్ట్రపతి పై భవాన్ని గురించి పెరుమాళ్లు చెబుతుంటే, ఎలిజబెత్‌రాణి కారొనేషన్ వుత్సవాన్ని గురించి సభాపతి ఏకరువు పెడతాడు. వాళ్ళిద్దరూ ఇలా వినోదం కలగజేస్తూ మధ్య మధ్య మారప్పశెట్టి కొట్లో అరటిపళ్ళు కొని తింటారు. బీడీలు కొనుక్కుంటారు. భోజనం ఎక్కువైందంటూ సోడాలు తాగుతారు. ముప్పై బారల దూరంలో శృంగాటకంలోవున్న టీ కొట్టువాణ్ణి 'టీ తీసుకు రావోయ్' అని కేకలేస్తారు. బుచ్చిబాబు ధర్మాత్ముడు!

నిమిషాలు దొర్లిపోతూంటే బుచ్చిబాబులో ఆ వేళ అసహనం ఎక్కువై పోసాగింది. ఎముకలు కొరికి మెడలో వేసుకోవడం అతనికి ఇష్టం లేదు. ఇక అరగంటలో మొదటిఆట వదిలేస్తారు. ఈ లోపున వీళ్ళిద్దర్నీ వదిలించుకుంటే బాగుండదు.

ప్రశ్న వేసిన పరీక్షాధికారి తానే స్వయంగా జవాబు చెప్పి పరీక్ష వ్రాయించినట్టు తన సమస్యకు వాళ్ళే పరిష్కార మార్గం చూపించారు. నేల విడిచి సాము చేసిన వాళ్ళ సంభాషణ మళ్ళీ నేలమీదికే దిగి వచ్చింది. ఊళ్లో ఆడుతున్న సినిమా ప్రస్తుతాంశమై కూర్చునది.

"బ్రహ్మాండంగా వుంది సినిమా!" అన్నాడు సభాపతి. అందుకు నిదర్శనంగా ఆ సినిమాలోని సుగుణాలన్నిటినీ పొల్లుపోకుండా వర్ణించాడు. అర్ధనగ్న నృత్యాలు, నృత్యం పేరుతో ప్రదర్శించే అంగవిన్యాసాలు, మత్తెక్కించే పాటలు, మోహపరవశుల్ని చేసే శృంగార సన్నివేశాలు, భయంకర

మైన యుద్ధాలు, గుండె భరించలేని సస్పెన్స్!

"నువ్వు చూశావా?" అని అడిగాడు పెరుమాళ్లు.

"ఇది మరీ బాగుంది! ఈ అనుమానం నా పెళ్ళానికి రావలసింది!"

"ఈ సినిమా రేపు వుండదనుకుంటాను" అంటూ ముక్కు గోక్కు న్నాడు పెరుమాళ్ళు. "ఏం బుచ్చీ, సినిమాకు వెడదామా?"

బుచ్చిబాబుకి సంతోషం కలిగింది. "నాకు నిద్దరొస్తోంది, బాబూ! మీరు వెళ్ళిరండి!"

పెరుమాళ్ళుకి కోపం వచ్చింది. "వద్దులే! ఎంత మంచి సినిమా అయితే మాత్రం, పక్కన నువ్వు లేకుండా మేం చూస్తామా?....ఏమంటావ్ సభాపతీ?"

"కాదూ మరి?"

వాళ్ళ నోళ్ళకు విశ్రాంతి ఇవ్వడానికన్నట్లు జేబులోంచి పర్సు తీశాడు బుచ్చిబాబు. పెరుమాళ్లు చేతిలో రెండు రూపాయలు పెట్టాడు.

"నేను ఇంటి కెళ్ళి నిద్ర పోవాలి!"

ఆ రెండు రూపాయల్ని పరమ నీచమైన వస్తువును చూసినట్లు చూసి పెరుమాళ్ళు ఇలా మందలించాడు: "ఇదేం బాగాలేదు, బుచ్చీ! ఇంకోసారి ఇలా చెయ్యకు!....రావోయ్, సభాపతీ!"

ఒంటరిగా మిగిలిపోయిన బుచ్చిబాబు హాయిగా సిగరెట్టు వెలిగించాడు. వాళ్ళు వెళ్ళిపోవడం ద్వారా ఒక అడ్డంకి తొలగిపోయింది. ఇక తనకు దారి దొరికినట్లే!

ఇక్కడ తాను ఇలా ఎంతోసేపు కూర్చోవలసిన అవసరం లేదు ఇప్పుడో, మరికొంతసేపటికో నాగరత్నం ఇటు వచ్చేస్తుంది.

ప్రతిరాత్రీ చందమామ వచ్చేట్లయితే కృష్ణ పక్షమి, శుక్ల పక్షమి అనేవే వుండవు. ప్రతిరాత్రీ ఒక పున్నమి! అయితే చందమామ అలా రాదు నాగరత్నం మాత్రం ప్రతిరాత్రీ వస్తుంటుంది.

ఎందుకు వస్తుందామె? మారప్పశెట్టి ప్రతిరోజూ ఎందుకు కొట్టు తెర
స్తాడు! ఆమె కూడా అందుకే వస్తుంటుంది.

ఎవరీ నాగరత్నం? తరిగిపోతున్న యౌవ్వనం, పెరిగి పోతున్న
లావణ్యం—ఈ రెంటినీ కలగలిపి ఆ కలయికకు ఒక పేరు పెడితే, ఆ పేర
నాగరత్నం!

మొదటి ఆట ఇక కొంత సేపటికి వదలబోతారనగా ఆమె సినిమ
రోడ్డుమీద ప్రత్యక్షమౌతుంది.

శుభ్రంగా ఉతికినచీర కట్టుకుంటుంది. తొడుక్కున్న రవిక శరీరానికి
అంటుకుపోయి ఉంటుంది. వేశ్యాగృహంలోని పడుపు కత్తెల్లా సిగలోని
కదిరిమల్లెలు సిగ్గువిడిచి నవ్వుతుంటాయి. నడుస్తూంటే కాళ్ళలోని వెండి
అందెలు రసికుల హృదయాలమీద ఘల్లుఘల్లుమని మ్రోగుతుంటాయి.
మన్మధుడు తన చెరకు వింటిని విరిచి అవతల పారవేసి, ఆమె కాటుక
కళ్ళలో పుష్పబాణాల్ని సంధించి వదులుతుంటాడు.

'ఇవి చెన్నూరి తమలపాకులేనా, శెట్టీ?' అంటూ ఆమె రోజూ
మారప్పశెట్టి కొట్టు దగ్గర కాస్సేపు ఆగుతుంది.

గత రాత్రి ఆమె కొట్టు వద్ద ఆగి, పంటి మీద సున్నం జోడిస్తూ,
పక్కన మెట్లమీద కూర్చున్న బుచ్చిబాబుని, అతని మిత్రుల్ని ఓరకంట
చూసి, 'నాయుడుగార్లెందుకో భలే కులాసాగా ఉన్నట్టున్నారే?' అంటూ
సరసోక్తి విసిరింది. ఆత్మోన్నతిని కాపాడుకోవడంకోసం తాను గాంభీ
ర్యాన్ని ప్రదర్శించాడు. 'పెదా లెరుపెక్కాయిగానీ, పద యిక!' అన్నాడు
మారప్పశెట్టి. 'సింగారం పూర్తయిందంటావా, శెట్టీ? సరసుడివే!' అంటూ
ఘల్లు ఘల్లున కదలిపోయింది నాగరత్నం.

ఇప్పు డామె వస్తుంది. కళ్ళతో మాట్లాడే ప్రక్రియను ఈ రోజల్లా
అద్దంలో చూసుకుంటూ అభ్యాసం చేశాడు తాను.

రోడ్డు మీద రద్దీలేదు. ఏ కొందరో రెండో ఆటకు వెడుతున్నారు
కాబోలు, మారప్పశెట్టి కొట్లో తమకు అవసరమైన వస్తువులు కొనుక్కుని

పోతున్నారు. వీధి దీపాలు సృష్టిస్తూన్నవాళ్ళ నీడలు—బుడుంగున స్విమ్మింగ్ పూల్ లో దూకి అవతలి ఒడ్డును తాకి, ఇవతలి ఒడ్డుకు చేరుకునే ఈతగాళ్ళలా రోడ్డు మీద ముందుకీ, వెనక్కీ పరిగెడుతున్నాయి.

రోడ్డు మీద ఒక నీడ పరిగెత్తుకు వచ్చింది. ఆ నీడను తరుముకుంటూ ఒక మనిషి పరిగెత్తుకు వచ్చాడు. విసిరివేయబడ్డ పేడముద్ద గోడ మీది పోస్టరుకు అతుక్కుపోయినట్లు అతను కొట్టు ముందర ఠక్కున ఆగిపోయాడు. పరుగెత్తినందువల్లనేమో—రొప్పుతున్నాడు. "సినిమా వదిలేశారా?" అని అడిగాడు.

"ఇంకా లేదు. వదిలే వేళైంది" అన్నాడు మారప్పశెట్టి.

"కట్ట బీడీలు, అగ్గిపెట్టె ఇవ్వు" అన్నాడు ఆ మనిషి. కొట్టు పక్కన మెట్లమీద కూర్చున్న బుచ్చిబాబుని చూసి చిరునవ్వుతో పలకరించాడు.

"ఏం బుచ్చిబాబూ, ఇక్కడ కూర్చున్నావు?"

"అబ్బే, ఏం లేదు! సినిమాకా, తిరుమలయ్యా?"

"ఊఁ!"

తిరుమలయ్యది రెండు మైళ్ళ దూరంలోని ఒక పల్లె. బుచ్చిబాబుకి తెలిసిన మనిషి. అతను బీడీలు, అగ్గిపెట్టె అందుకొని బొడ్లో చేయి వేశాడు. అతని ముఖం వెలవెలబోయింది. ఏదో జారిపోయినట్లు తన పాదాల చుట్టూ చూసుకున్నాడు. మళ్ళీ వచ్చిన దారినే వెనక్కి నడిచాడు.

"డబ్బు....డబ్బూ!" అన్నాడు మారప్పశెట్టి.

"నీ దగ్గరే ఉండనీ? మళ్ళీ వచ్చి తీసుకుంటా!" అంటూ తిరుమలయ్య అగ్గిపెట్టె, బీడీకట్ట మారప్పశెట్టి ఒడిలోకి విసిరి, నేలమీద చూపులు నిలిపి రోడ్డువెంట పడ్డాడు.

అయిదు నిముషాలకల్లా మళ్ళీ తిరిగివచ్చి బుచ్చిబాబు దగ్గర నిలబడ్డాడు.

"రూపాయి నోట్లు మూడు—కాగితంలో మడిచి, బొడ్లో చెక్కుకున్నాను. ఎక్కడో పడిపోయింది!" అన్నాడు గోడకు చెబుతున్నట్లు.

"నిజమో, అబద్ధమో ఎవరు చూశారు?" అన్నాడు మారప్పశెట్టి.

"ఛీ ఛీ! అంతకర్మ నాకేమొచ్చింది. శెట్టీ? పరమాత్ముని సాక్షిగా! అన్నాడు తిరుమలయ్య నొచ్చుకుంటూ. అడిగి ఔననిపించుకోడానికి బు బాబు మాత్రమే. ఈ ప్రపంచంలో మిగిలి వున్నాడన్నంత విశ్వాసంతో మెల్లగా ఇలా అన్నాడు: "ఇంత దూరం వచ్చి సినిమా చూడకపోతే ఎట్లా బుచ్చిబాబూ, ఒక రూపాయి వుంటే ఇస్తావా? ఎల్లుండి సంతకొచ్చినప్పుడు ఇస్తాను."

బుచ్చిబాబు ఇచ్చిన రూపాయిలోంచి అగ్గిపెట్టె, బీడీలు కొనుక్కు సినిమా థియేటరు వైపు సాగిపోయాడు తిరుమలయ్య.

నాగరత్నం ఇంకా రాలేదు. సినిమా వదిలినట్లుంది. రోడ్డు మీ జనం గుంపులు గుంపులుగా నడిచిపోతున్నారు.

మరి కాస్సేపటికి రోడ్డు నిర్మానుష్యమైపోయింది. శెట్టి వ్యాపార కట్టిపెట్టి, కొట్టు మూసుకొంటున్నాడు. అతను ఏమనుకుంటాడోనని బుచ్చి బాబు ఇంటికి వెళ్ళదలచుకున్నవాడిలా లేచి నిలబడ్డాడు. కొట్టుకు తాళ బిగించి, "వెళ్లొస్తాను బాబూ!" అంటూ సెలవు తీసుకున్నాడు మారప్ప శెట్టి.

బుచ్చిబాబు క్రీనీడలలో మళ్లీ కూర్చున్నాడు. అతనికి ఆశ్చర్య వేసింది. నాగరత్నం తన కంటపడకుండా ఎటు వెళ్ళింది?

కాలం బస్సులాంటిది. అది ముందుకు దొర్లిపోతూనే వుంటుంది బస్సులో ప్రయాణీకుడిలా తాను ఎక్కడ కూర్చున్నాడో అక్కడే వున్నాడు తాను దిగవలసిన స్టేషను ఇంకా రాలేదు. రోడ్డు పక్కన నిశీథిలో అల ఒంటరిగా గంటలతరబడి కూర్చోవడం అతనికి సిగ్గుగా తోచింది. పై లేచాడు.

నాగరత్నం ఎక్కడుంటుంది?

బుచ్చిబాబు శృంగాటకం చేరుకున్నాడు. మూడు వీధులవైపూ దృ సారించాడు. నీడలేగానీ, జాడలు మాత్రం లేవు.

శృంగాటకంలోని మలబార్ హోటల్ ప్రేయసి కోసం నిరీక్షించే శృంగార నాయకుడిలా రాత్రి తెల్లవార్లూ మేలుకునే వుంటుంది. బుచ్చిబాబు అందులోకి వెళ్ళి బల్ల ముందర కూర్చున్నాడు.

"బిస్కట్లు ఇమ్మంటారా!" అని అడిగాడు సర్వరు.

"వద్దు. టీ తీసుకురా!" అన్నాడు.

హోటల్‌లోనే ఒక పక్కగా బిస్కట్ల సీసాలతోపాటు అరలలో బీడీలు, సిగరెట్లు వున్నాయి. కాస్త ఎత్తున ఆకర్షణీయమైన ముఖపత్రాలతో శృంగార పత్రికలు దారానికి వేలాడుతున్నాయి. టీ తాగుతూ వాటివైపే చూశాడు బుచ్చిబాబు. ఒక పత్రిక కొనుక్కుందామనిపించింది. ఆ పని చేయడానికి గౌరవం అడ్డు వచ్చింది. తనలో చెలరేగుతున్న భావాలకు అక్షర రూపాలే కదా ఆ పత్రికలు! కొనుక్కున్నా, కొనుక్కోకపోయినా ఒకటే అని సరిపెట్టుకున్నాడు.

టీ తాగి రోడ్డు మీదికి వచ్చిన తరవాత ఎటు వెళ్ళడానికీ కాళ్ళాడలేదు ఏదో స్ఫురించినవాడిలా సినిమా రోడ్డు వెంబడి నడవసాగాడు. సినిమా థియేటరులో నుంచి పాట వినబడుతూంది. అతను ఇంకా ముందుకు వెళ్ళాడు. రోడ్డు పక్కన వారధి మీద కూర్చున్నాడు. మిగిలి వున్న ఒక్క సిగరెట్టును నోట పెట్టుకుని, ఖాళీ పాకెట్‌ను దూరంగా విసిరేశాడు. నాలుగు దమ్ములు లాగి సిగరెట్‌ను అవతల పారవేసి, పైకి లేచాడు. మళ్ళీ రోడ్డు వెంబడే ఊళ్ళోకి వచ్చి శృంగాటకం చేరుకున్నాడు.

నాగరత్నం ఎక్కడా కనిపించలేదు. ఆమె ఎక్కడ కాపరం ఉంటున్నదో తనకు తెలియదు.

మలబార్ హోటల్ ముందర నిలబడి తనకు కావలసిన సిగరెట్ల కోసం అడిగాడు. అవి అక్కడ లేవు.

అతను కళ్ళు నులుముకుని గడియారంలోకి చూశాడు. గంట పన్నెండయింది.

కాళ్లీడ్చుకుంటూ ఇల్లు చేరుకుని అరుగుమీద కూలబడ్డాడు. తాళం తీసి తలుపు తెరిచే ఓపిక కూడా అతనిలో లేదు. అరుగు చల్లగా వుంది. అరుగు మీద కండువా పరిచాడు. శుక్లపక్ష చంద్రుడు నిద్రకళ్లతో గూటిలో దూరబడు తున్నాడు. బుచ్చిబాబుకి నిద్ర పోవడం ఇష్టం లేదు. కొడిగట్టిన దీపంలా ఏదో ఆశాలేశం యింకా అతనిలో మినుకు మినుకు మంటూంది. అయినా, నిద్ర ముంచుకు వస్తూంది. వాడిపోయిన తోటకూరకాడలా అతను అరుగు మీదికి తూలాడు.

అతనికి మెలకువ వచ్చేసరికి ఈదురుగాలి వీస్తూంది. చలి వేస్తూ వుంది. చలికి ఒళ్లు కొంకర్లు పోయినట్లుంది. అరుగు మీది నుంచి లేచి అతను కాళ్ళు చేతులు విదిలించుకున్నాడు. నిద్ర మత్తులో తూలుతూ వెళ్ళి తాళం తీసి, ఇంటి లోపలికి వెళ్ళి గొళ్లెం పెట్టుకున్నాడు. చీకట్లో తారాడుతూ వెళ్ళి మంచం మీద వాలాడు. ఆకాశమంత ఎత్తున వుయ్యాల కట్టుకుని వూగు తున్నట్లుంది. ఒంటిలో రక్తనాళాలు జివ్వున లాగుకున్నాయి. గోడ గడి యారం మూడు గంటలు కొట్టింది. ఇంట్లోని చిమ్మచీకటి రింగుమంటూ మారుమ్రోగింది.

మరికొన్ని క్షణాల్లోనే తలుపు చప్పుడైంది.

బుచ్చిబాబు లేవలేదు.

తలుపు మీద చప్పుడు పెద్దదైంది.

"ఎవరదీ?" అన్నాడతను విసుగ్గా.

"తలుపు తియ్యండీ!".... ఆడ గొంతుక!

బుచ్చిబాబు చీకట్లోనే వెళ్ళి తలుపు తీశాడు. ఒక స్త్రీమూర్తి నీడలా లోపలికి వచ్చింది.

"నిద్రలో నడిచి వచ్చారా ఏమండీ? లైటయినా వెయ్యకుండా" అంటూ ఆమె హాల్లో లైటు వేసింది.

ఎదురు చూడని దేవత ప్రత్యక్షమైంది. కళ్లు మిరుమిట్లు గొలిపే కాంతిలో అతని ఎదట నిలబడి వున్నది రంభ కాదు, రంభలాంటి

శోభ! అతని నిద్రమత్తు విప్పంటుకున్న టపాకాయల గిడ్డంగిలా పేలిపో యింది. వారం రోజులుగా నిద్ర పోతున్న ఆ ఇల్లు ఆమె రాకతో నిద్రకు స్వస్తి చెప్పి కిలకిలా నవ్వింది.

సూట్ కేస్ నేల మీద పెట్టి. కాళ్లు, చేతులు, కడుక్కోవటానికి స్నానాల గదిలోకి నడిచింది శోభ. బుచ్చిబాబు వీధి తలుపు గొళ్ళెం పెట్టి. పడక గదిలోకి నడిచాడు. పందిరి మంచం మీద కూర్చున్నాడు. చివుక్కున మళ్ళీ పైకి లేచి. గదిలో లైటు వేసి కూర్చున్నాడు.

శోభ తువ్వాలుతో ముఖం తుడుచుకుంటూ వచ్చి మంచం మీద అతనికి దగ్గరగా కూర్చుంది. గాలివానలా హోరుమంటూ మాట్లాడసాగింది. ఆలస్యానికి క్షమాపణలు, ఈ మూడు గంటలు రైలులో రావలసివచ్చి ందుకు కారణం, నాన్నగారి ఆరోగ్యం, పుట్టింటి కబుర్లు, తాను చూపిన నిమాలు—ఒకటి కాదు, వంద ప్రకరణలు! ఆమెను ఇలాగే కొనసాగ స్తే తెల్లవారిపోవడం తథ్యం!

బుచ్చిబాబుకి కావలసినవి క్షమార్పణలు. సంజాయిషీలు కావు. తనకు ావలసిందేమిటో నోరు తెరిచి అడుక్కోవలసిన దైన్య స్థితి కూడా ఇప్పు తనికి లేదు.

గులాబీ మొగ్గలాంటి ఆమె నోటికి మెత్తగా తాళం బిగించాడతను.

* * *

కడిగివేసుకున్న మనస్సులా రాత్రి తెల్లవారింది.

నిన్నటి తన మనోవైకల్యాన్ని తలుచుకుని ఆ రోజంతా సిగ్గుపడ్డాడు చ్చిబాబు. వక్రమార్గంలో ప్రారంభమైన నిన్నటి దినచర్య రాజమార్గంలో ంగిసినందుకు సంతోషించాడు. ఇప్పుడతని దృష్టిలో నాగరత్నానికి ఏ త్యేకతా లేదు. అయితే ఒక సందేహం మాత్రం మిగిలింది. అది విడ్డూర నదే! రోజూ కనిపించే నాగరత్నం నిన్న ఎందుకు కనిపించలేదు?

ఆ రాత్రి తొమ్మిది గంటలవేళ కండువా భుజాన వేసుకుని వీధిలోకి ాడు బుచ్చిబాబు. "రచ్చలో కూర్చోవడం ఈ రోజూ కూడా తప్పదా,

రాజేంద్రభోగీ? మళ్లీ మీ రొచ్చేంత వరకు బిక్కు బిక్కుమంటూ ఒంటరిగా వుండాలి. నాకేం తోచదు, బాబూ!'' అంది శోభ.

''ఇప్పుడే వచ్చేయనూ?'' అన్నాడు.

మారప్పశెట్టి కొట్టు పక్కన సభాస్థలికి చైతన్యం వచ్చింది.

నాన్నగారు బ్రతికివున్న రోజుల్లో ఆయనకు ఎందరు ఉంపుడుగత్తె లుండేవాళ్లో చెబుతున్నాడు పెరుమాళ్లు. జపాన్ గైషాలను గురించి అందుకు న్నాడు సభాపతి.

''ఇవి చెన్నూరి తమలపాకులేనా, శెట్టి?''

నాగరత్నం!

బుచ్చిబాబు గొంతు సవరించుకున్నాడు. మొదటిసారిగా, బహుశా ఆఖరి సారిగాకూడా ఆమెతో మాట్లాడాడు.

''నిన్న కనిపించలేదేం, నాగరత్నం? ఎక్కడికి కెళ్ళావు?''

ఒక్క క్షణకాలం నాగరత్నం అచేతనురాలైంది. బుచ్చిబాబు లాంటి వాడు తనను పలకరించడమే కొండంత భాగ్యమన్నట్లు ఆమె ముఖం చేటంతయింది. చిన్ననాటి ప్రియుడితో మాట్లాడుతున్నంత చనువుగా ఆమె ఇలా అంది:

''కారణం చెప్పమంటావా, నాయుడూ? నిన్న రాత్రి తలలో మల్లెలు ముడుచుకుని వీధిలోకి వచ్చాను. ఇంటి ముందరే రోడ్డు మీద మడతపెట్టిన కాగితం కనిపించింది. మడత విప్పి చూద్దునుగదా, అందులో మూడు రూపాయ లున్నాయి. ఇంకెందుకు రావాలి నేను? ఇంటికే వెళ్ళిపోయాను. పువ్వుల దండ తీసి గూట్లో పెట్టాను. ఈ రోజు గడిచిపోయింది. రేపటి కెట్లా? గూట్లోని పువ్వులు తీసి తలలో ముడుచుకుని, ఇప్పు డిలా వస్తున్నాను.''

ఆమె నడిచి వెళ్ళిపోతూంటే ఆమె సిగలోనుంచి ఎగిరి వచ్చి సువాసన బుచ్చిబాబుని పరవశుణ్ణి చేసింది.

అతని దృష్టి ఆ పువ్వుల మీద నిలిచింది. పవిత్రతలోను, పరిమళవి
*ను ఆ పువ్వులు దేవుడి పిగమీద పెట్టిన తాజాపువ్వులకు తీసిపోవం
ంచింది.

నలిగిపోతున్న నీతికి, స్త్రీత్వానికి, పవిత్రతకు, సన్మార్గానికి, సౌశీ
ల్యానికి ప్రతి రూపాలు—నాగరత్నం సిగలోని పువ్వులు. అవి ఎంతో
మృదువైనవి, అతిసుకుమారమైనవి.

విన్నటిరాత్రి—పువ్వులు నలగని రాత్రి!

★